క్లుప్తంగా

శారద పీఠాధిపతికి జన్మదిన శుభాకాంక్షలు



శారద పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామిజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సాక్షి, పాడేరు: విశాఖ శారద పీఠాధిపతి స్వరూప నందేంద్ర సరస్వతి స్వామీజీని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శుక్రవారం కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.స్వామీజి ఆశీర్వాదం పొందారు.వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌ను కూడా ఎమ్మెల్యే కలిశారు.

20న ఎమ్మెల్యే పర్యటన

చింతూరు: ఈనెల 20న రంపోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ చింతూరు మండలంలో పర్యటించనున్నట్టు అడ్డతీగల సొసైటీ అధ్యక్షుడు తోట రాజేశ్వరరావు శుక్రవారం తెలిపారు. 20న గూడూరు సచివాలయం పరిధిలోని దబ్బగూడెంలో ఉదయం 11 గంటలకు, తూలుగొండలో మధ్యాహ్నం 12 గంటలకు, వేములరాయిలో మధ్యాహ్నం ఒంటిగంటకు, కొత్తపల్లిలో 2 గంటలకు, దేవరపల్లిలో 3 గంటలకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు గూడూరు సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో వారు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు హాజరు కావాలని ఆయన కోరారు.

47మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

వై.రామవరం: మండల పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీడీవో బి.శ్రీనివాసులు అధ్యక్షతన 47 మంది దివ్యాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో ఉపకరణాలు అవసరమైన 30 మందికి వచ్చే నెల 15వ తేదీన ఉచితంగా పంపిణీ చేస్తారని ఎంపీడీఓ తెలిపారు.ఈవోపీఆర్‌డి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.


భారీ అన్నసమారాధన



అన్న సమారాధనలో భక్తులు

మారేడుమిల్లి : నాగుల చవితి సందర్భంగా స్థానిక సోమిరెడ్డిపాలెం వద్ద వెలసిన బాలనాగమ్మ తల్లి ఆలయం వద్ద శుక్రవారం అన్న సమారాధన ఘనంగా జరిగింది. సుమారు 500 మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్ని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలపారు. సార్ల లింగా రెడ్డి, భూపతి రెడ్డి, చిన్నారెడ్డి, లలిత కుమారి, రమాదేవి, సుగ్గిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, షేక్ బాజ్జీ పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ



రగ్గులు పంపిణీ చేస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

హుకుంపేట: మండలంలోని కిముడుపుట్టు గ్రామంలో ఎస్తేరు రాణి ఫౌండేషన్ ట్రస్ట్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో శుక్రవారం 440 మంది గిరిజనులకు రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ఎస్తేరు రాణి మాట్లాడుతూ పేదలకు తమ వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. శివారు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు. ఏజెన్సీలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామన్నారు. ట్రస్టు సభ్యులు వంజా సువార్తమ్మ, షేక్ గౌషియ, బసవకుమారి, సుబ్బారెడ్డి, గోవింద్‌రాజు, బాజి కేసన్న, క్రైస్తవ దైవసేవకులు నూకన్న, అబ్రహాం, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో నాగదేవతకు పూజలు చేస్తున్న అరకు ఎమ్మెల్యే పాల్గుణ, పార్టీ ప్రజా ప్రతినిధులు



కిల్తారిలో పూజలు చేస్తున్న పీఏసీఎస్ డైరెక్టర్ సన్యాసినాయుడు, గ్రామస్తులు



బుట్టాయిగూడెం శివాలయం వద్ద పుట్టలో పాలుపోసి పూజలు చేస్తున్న మహిళలు

- నాగేంద్రునికి ప్రత్యేక పూజలు
- పాముల పుట్టులను దర్శించుకున్న గ్రామస్తులు
- చిన్నారుల సందడి

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

సాక్షి,పాడేరు/ముంచంగిపుట్టు/హుకుంపేట/చింతపల్లి రూరల్/కొయ్యూరు/గూడెంకొత్తవీధి/రాజవొమ్మంగి: నాగులచవితి వేడుకను వాడవాడలా భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పొలాలు, తోటల్లోని పుట్టుల వద్ద శుభ్రపరిచి రంగవల్లులు అద్ది అలంకరించారు. తెల్లవారుజామున పుణ్య స్నానాలు ఆచరించి కుటుంబసమేతంగా పాముల పుట్టల వద్దకు వెళ్లి సంప్రదాయంగా నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. నాగుల గావంచాను నాగేంద్రునికి చూపించి, నువ్వులు, బెల్లంతో తయారుచేసిన చిమ్మిడి, చలివిడి, చోడిపిండి, వరి పిండి, తెలగపిండి ఉండ్రాలను నైవేద్యంగా నాగేంద్రునికి సమర్పించారు. పుట్టల వద్ద పండ్లు, ఫలాలను ఉంచి, పసుపు, కుంకుమలతో లక్ష్మీదేవికి పూజలు చేశారు. పాలు, గుడ్లను పుట్టలో వేసి నాగేంద్రుడిని కొలిచారు. పుట్ట వద్ద చిన్నారులు టపాసులు కాల్చి సందడి చేశారు. పిల్లలు పెద్దలు తమ పొలాలకు వెళ్లి అక్కడే వంటలు చేసుకొని సహపంక్తి భోజనాలు ఆరగించారు. మొక్కులు చెల్లించుకున్నారు. బంధువులు, కుటుంబ సభ్యులు ఒకరినొకరు ఇళ్లకు ఆహ్వానించుకొని విందులు ఏర్పాట్లు చేసుకొని ఆటపాటలతో వినోదాలు కార్యక్రమాలతో రోజంతా ఆనందంగా గడిపారు. పాడేరులోని ఉమానీలకంఠేశ్వరస్వామి గుడి సమీపంలో పుట్ట వద్ద పాడేరు ఏఎస్పీ ధీరజ్ కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించారు.

డుంబ్రిగుడ: మండల వ్యాప్తంగా నాగుల చవితి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. అరకు సంతబయలు గ్రామంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మలు గ్రామ సమీపంలో ఉన్న పుట్టలో నాగదేవతకు పాలు, గుడ్లు వేసి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు లీలారాణి, మోహన్‌రావు, కృష్ణారావు, బాక సింహాచలం పాల్గొన్నారు.

జి.మాడుగుల: జి.మాడుగులలో వైఎస్సార్‌టీఎఫ్ ప్రధాన కార్యదర్శి మత్స్యరాస మత్స్యరాజు, పాడేరు ఏఎంసీ మాజీ చైర్‌పర్సన్ గాయత్రి దంపతులు, ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఎస్.మత్స్యకొండంనాయుడు,



కొయ్యూరులో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



గూడెంకొత్తవీధిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

వంజరి పంచాయతీ కిల్తారి గ్రామంలో పీఏసీఎస్ డైరెక్టర్ వంజరి సన్యాసినాయుడు సమీపంలోని పుట్టల్లో గుడ్లు వేసి పాలు పోసి నైవేద్యం సమర్పించి, పూజలు నిర్వహించారు. సుర్మతి, వంతాల,గడుతూరు, వంజరి, లువ్వాసింగి,భీరం, బొయితిలి, కిల్లంకోట సింగర్బ,గెమ్మెలి పాలమామిడి, కోరాపల్లి, కె కోడాపల్లి పంచాయతీల్లో పలు గ్రామాల్లో నాలుగు చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాయకులు బంగ్రరాజు, బాబూరావు, మత్స్యకొండమ్మ తదితరలు పాల్గొన్నారు.

ఎటపాక: కార్తీక మాసం నాగులచవితి పర్వదినం సందర్భంగా శుక్రవారం శివాలయాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు తెల్లవారుజామునే గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. బుట్టాయిగూడెం, గొల్లగూడెం, గన్నవరంలోని పురాతన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి కార్తీక దీపాలను వెలిగించారు. ఇలవేల్పు నాగదేవతను కొలిచేందుకు పుట్టల్లో పాలుపోసి కోడిగుడ్లను వదిలారు. వెంకటరెడ్డిపేట, నెల్లిపాక తదితర ప్రాంతాల్లోని ఆలయాల వద్ద దీపాలను వెలిగించి పూజలు నిర్వహించారు.



జి.మాడుగులలో పూజలు చేస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్స్యరాజు, ఎంపీటీసీలు



చింతపల్లిలో నాగదేవతకు పూజలు చేస్తున్న భక్తులు



ముంచంగిపుట్టులో పుట్ట వద్ద కుటుంబసమేతంగా పూజలు



గంగవరంలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



రాజవొమ్మంగిలో పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి



మర్రిపాలెంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, నేతలు



దేవరమడుగులులో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు

వై.రామవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజా సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కడబాల ఆనందరావు అన్నారు. మండలంలోని దేవరమడుగులు గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీపీ కడబాల ఆనందరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మామిడి అప్పారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ ముత్యాల నూకరాజుతో పాటు మండలంలోని వివిధ సచివాలయాల సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తొలుత వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ టీడీపీ హయాంలో చంద్రబాబు అమలుచేయలేకపోయిన హామీలను ఎండగట్టారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నారన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కోట్లాది రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. అనంతరం దేవరమడుగులు గ్రామంలో సుమారు 150 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. నాయకులు కె.కనకరాజు, పి.తమ్మిరెడ్డి, బి నూకరాజు, తిరుపతిరెడ్డి, భారతిబాబు, కె. బాబూరావు, బి.రమేష్ , సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గంగవరం: మండలంలోని మర్రిపాలెంలో సర్పంచ్ మడకం వెంకటేశ్వర్లుదొర ఆధ్వర్యంలో పల్లెకు పోదాం, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీ రత్నం , వైస్ ఎంపీపీ కె.గంగాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. మర్రిపాలెం సచివాలయం పరిధిలోని మర్రిపాలెం, ఎండపల్లి పంచాయతీల్లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సీఎం జగనన్న పాలనలో ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు సంతరించుకున్నాయన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలుచేస్తోందన్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా వివిధ పథకాల ద్వారా లబ్ధిని వివరించారు.ప్రజా సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఎండపల్లి సర్పంచ్ రామలక్ష్మి ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎంపీపీ కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. మోహనాపురం సచివాలయంలో నిర్వహించిన పల్లెకు పోదాం జగనన్న కార్యక్రమంలో పథకాలు డిజిటల్ బోర్డును ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ బేబీరత్నం ఆవిష్కరించారు. పార్టీ జెండాను మోహనపురం సర్పంచ్ కురసం అక్కమ్మ ఎగరవేశారు. వైస్ ఎంపీపీ గంగాదేవి, మండల పార్టీ కన్వీనర్ అప్పలరాజు, మండల ఇన్‌చార్జి రఘు, మోహనాపురం ఎంపీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ యెజ్జు వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ మోహన్, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు, మాజీ సర్పంచ్ బాలురెడ్డి, నాయకులు అర్జున్, చంద్రరావు, బాపన్నదొర, గిరి, మన్యంకృష్ణ, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన, ఆటల పోటీలు



డుంబ్రిగుడలో వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



గంగవరం గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు



మారేడుమిల్లిలో కబడ్డీ పోటీలో బాలికలు

డుంబ్రిగుడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని శాఖ గ్రంథాలయంలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి సునీత, ఉపాధ్యాయులు ప్రశాంత్ తదితరులు పర్యవేక్షించారు.

కూనవరం: స్థానిక గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితలు సందేశాలతో అవగాహన కల్పించారు. స్థానిక జెడ్పీ హైస్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజ్ పండిట్ సీహెచ్.రాజేశ్వరి భక్తి గీతాలు, పాటలు, పద్యాలు ఆలపించారు. విద్యార్థులకు పుస్తక పఠనం యొక్క ప్రయోజనాలను వివరించారు. ఎస్జీటీ తెలుగు పండిట్ అనంతలక్ష్మి, ప్రజా నాట్యమండలి సభ్యులు సీహెచ్.సుబ్బారావు, 108 పైలెట్ రామ్మోహన్, లైబ్రేరియన్ గోవిందరాజులు, సహాయకులు సత్యారపు నాగరాజు, కాచవరం శ్రీనివాసరావు, ఎన్ సాయి మహేశ్ పాల్గొన్నారు.

గంగవరం : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి గంగాభవానీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ విప్లవ కవి శ్రీశ్రీ జీవిత చరిత్రను ఉపాధ్యాయులు పద్మావతి, రాజ్యలక్ష్మి, రామన్నదొర, రాజ్‌కుమార్, విద్యార్థులకు వివరించారు.

మారేడుమిల్లి : స్థానిక గంథాలయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఆటల పోటీలు ఘనంగా ముగిశాయి. మండలానికి చెందిన పలు పాఠశాలకు చెందిన విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ పోటీలను నిర్వహించారు. సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారని, ఈ నెల 20న పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు లైబ్రేరియన్ ఎం.రమేష్ తెలిపారు.

నేడు గ్రామాల్లో గడప గడపకు

అనంతగిరి: మండలంలోని గుమ్మ పంచాయతీ కేంద్రంలోని శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటున్నారని, పార్టీ ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, కన్వీనర్లు పాల్గొవాలని కోరారు. అనంతరం హుకుంపేటలో జరగనున్న సామాజిక బస్సుయాత్ర కార్యక్రమానికి సంబంధించి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సమావేశమవుతారన్నారు.

రాజవొమ్మంగి: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్ శనివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మండలంలోని బడదనాంపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకష్ణ వివరాలు అందజేస్తు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పంచాయతీలోని బడదనాంపల్లి, చిన రెల్లంగిపాడు, లక్కవరప్పాడు, రాజుపేట తదితర గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, అధికారులు హాజరుకావాలని కోరారు.

జర్నలిస్టులకు సన్మానం

వీఆర్ పురం: జాతీయ జర్నలిస్టు డే ను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో కళావేదిక జిల్లా అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజసేవకులుగా ఎంతో కష్టపడుతున్నారన్నారు. పాత్రికేయులను సన్మానించారు.తహసీల్దార్ శ్రీధర్, రామారావు, లలిత, సుందరం, నరేష్‌బాబు, నాగేశ్వరరావు, ఇబ్రహీం, నాగేంద్రబాబు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రాజవొమ్మంగి: మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను స్థానిక సీఐ బాజీలాల్ శుక్రవారం క్షుణ్ణంగా పరిశీలించారు. మండలంలోని తంటికొండ, రాజవొమ్మంగిలలో పోలింగ్ జరిగే కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, వృద్ధులకు, ప్రత్యేక అవసరాల గల వారికి రైలింగ్ సదుపాయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొన్నారు. ఈ వివరాలను సంభందిత అధికారులకు నివేదించనున్నట్టు తెలిపారు. మండలంలోని ప్రతి పోలింగ్ కేంద్రాలను దఫదఫాలుగా పరిశీలిస్తామన్నారు. ఎస్ఐ ఎస్.వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



తంటికొండ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఐ షేక్ బాజీలాల్


గిరిజన రైతుల అభ్యున్నతికి కృషి



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ రూతు తదితరులు

అనంతగిరి: మండల కేంద్రంలోని రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనానికి శుక్రవారం ఎంపీపీ శెట్టి నీలవేణి, సర్పంచ్ రూతుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శెట్టినీ లవేణి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులఅభ్యున్నతికి అనేక విధాలుగా కృషి చేస్తోందన్నారు. సుమారు రూ.16 లక్షలతో నిర్మిస్తున్న ఉత్పత్తిదారులు సంఘం భవనం అందుబాటులో రావడంతో రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. వెలుగు సిబ్బంది త్రినాథ్, దిలీప్, అప్పారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలు



అవగాహన కల్పిస్తున్న పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి హస్తినకుమార్

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోన స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో శుక్రవారం 71వ అఖిల భారత సహకార వారోత్సవం నిర్వహించి జెండా అవిష్కరించారు, ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సహకార బ్యాంక్ ద్వారా రైతులకు అతి తక్కువ వడ్డీతో రుణాలు అందిస్తుస్తాని సద్వినియోగం చేసుకోవాలన్నారు, లబ్ధిదారులు తీసుకున్న రుణాలు సకాలంలో తిరిగి చెల్లించి సహకార బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. సీఈవో గోవింద్,రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.